అదనపు కలెక్టర్‌గా జడ్పీ సీఈవో

కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి

జగిత్యాల, జూలై 11: జగిత్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా జడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి కలెక్టర్ సత్య ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందించారు.

వన మహోత్సవం

కోరుట్ల రూరల్, జూలై 11 : వన మహోత్సవంలో భాగంగా మండలంలోని ధర్మారం ప్రభుత్వ పాఠశాలతో పాటు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల ఆవరణలో గురువారం ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్ తుమ్మనపెల్లి సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాభీష్టం మేరకే యావర్ రోడ్డు విస్తరణ

జగిత్యాల అర్బన్, జూలై 11: ప్రజాభీష్టం మేరకే యావర్ రోడ్డు విస్తరణ చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి పేర్కొన్నారు. పట్టణంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. యావర్ రోడ్డు విస్తరణ కోసం రూ. వంద కోట్లు కేటాయించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేయగా, సానుకూలంగా స్పందించి నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారన్నారు. రోడ్డు విస్తరణలో ఎవరూ నష్టపోకుండా చూస్తామన్నారు. నూకపెల్లి డబుల్ బెడ్రూం కాలనీలో మిగిలిన ఇండ్లను అర్హులైన పేదలకు త్వరలోనే అందజేస్తామన్నారు. యావర్ రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దుర్గయ్య, గంగాసాగర్, నాయకులు గాజుల రాజేందర్, మొగిలి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులకు అవగాహన

జగిత్యాల రూరల్, జూలై 11: జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట గ్రామంలో గురువారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు వానకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ గణేశ్‌రాథోడ్, కార్యదర్శి కొమురయ్య, కళాకారులు మహిపాల్, మల్లిక్ తేజా, రాజేందర్, అశోక్, పోచయ్య, సురేశ్, రాజేశ్వరి, రమ్య, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాల/జగిత్యాల రూరల్, జూలై 11: జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్, విద్యానగర్, ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల రహదారి, రాజీవ్‌చౌక్, ధర్మపురి బైపాస్ రోడ్, గాయత్రీ దేవాలయం ప్రాంతం, గొల్లపల్లి రోడ్, తాతమ్మ గుడి ప్రాంతం, విజయపురి, దయాల్ నగర్, బైపాస్ రోడ్, సీతారాంనగర్ కాలనీ, శంకులపల్లి, బీరయ్య గుడి, కొత్త వాడ, హనుమాన్ వాడ, గంజ్ స్ట్రీట్, టవర్ సర్కిల్, ఖాజీపురా, ఉస్మాన్ పురా, హజారీ వీధి, సుతారిపేట్, వంజరివాడ, లడ్డు ఖాజా చౌరస్తా, శివ వీధి, పాత బస్టాండ్ , అన్నపూర్ణ చౌరస్తా, విద్యానగర్, మిషన్ కాంపౌండ్, బ్రాహ్మణ వాడ, సివిల్ ఆసుపత్రి, తహసీల్ చౌరస్తా, తిప్పన్నపేట్, గోపాల్‌రావుపేట, పెర్కపల్లి గ్రామాలకు శుక్రవారం ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు, సాయంత్రం 5.30 నుంచి 6.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సంతోష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గొల్లపల్లి ఫీడర్ పరిధిలోని లక్ష్మీపూర్, జాబితాపూర్, ధర్మారం, తిమ్మాపూర్ గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఏఈ సురేందర్ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మెట్‌పల్లి, జూలై 11: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. మల్లాపూర్ మండలం నుంచి గురువారం మెట్‌పల్లి పట్టణానికి ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐ చిరంజీవి ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో వేంపేట క్రాసింగ్ వద్ద ఇసుక లోడ్‌తో వెళ్తున్న మూడు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇసుక అక్రమ తరలిస్తున్న ట్రాకర్ల నిర్వాహకులు భాస్కర్, సదానంద్, అవదూత్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

మల్యాల, జూలై 11: మల్యాల ఎస్ఐ-1 నరేశ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కును అందజేస్తున్న ఎంపీ వంశీకృష్ణ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్

ధర్మపురి, జూలై 11: వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పిలుపునిచ్చారు. పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో గురువారం నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమానికి ఆయన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, వన మహోత్సవంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 46 లక్షల మొక్కలు నాటాలని సంకల్పించడం జరిగిందని, ప్రతి ఇంటికీ ఆరు చొప్పున మొక్కలు పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నర్సన్న సన్నిధిలో ఎంపీ పూజలు

ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి ఆలయానికి చేరుకున్న ఎంపీకి దేవస్థానం సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో పండితులు మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వదించారు. అనంతరం ఆశీర్వచన మండపంలో స్వామి వారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదాన్ని విప్ అడ్లూరి అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు సంగనబట్ల దినేశ్, వేముల రాజేశ్, జక్కు రవీందర్, చిలుముల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ
- విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి వన మహోత్సవానికి హాజరు

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

రాష్ట్ర ప్రభుత్వం అందించే వడ్డీలేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచించారు. ధర్మపురి పట్టణంలో మెప్మా ఆధ్వర్యంలో 185 మహిళా సంఘాలకు రూ. 42 లక్షల 22 వేల విలువైన వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కును ఆయన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందన్నారు. జిల్లాలో మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేయడానికి టార్గెట్ కూడా ఇచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల: పట్టణంలో జగన్నాథ స్వామి రథయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

వైభవంగా జగన్నాథ స్వామి రథయాత్ర

జగిత్యాల, జూలై 11: జిల్లా కేంద్రంలో గురువారం జగన్నాథ స్వామి రథయాత్ర వైభవంగా నిర్వహించారు. జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్నాథ స్వామి రథాన్ని భక్తులతో కలిసి లాగుతూ ముందుకు సాగారు. వేడుకల్లో జగన్నాథ రథయాత్ర కమిటీ సభ్యులు, భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

సారంగాపూర్, జూలై 11: రేచపల్లిలోని జగన్నాథ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారి రథయాత్ర వైభవంగా నిర్వహించారు. అందంగా అలంకరించిన రథంలో జగన్నాథ స్వామి వారిని ఉంచి నీలాచల కొండ నుంచి గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. మహిళలు మంగళ హారతులతో స్వామి వారికి స్వాగతం పలికి మొక్కలు చెల్లించుకున్నారు. చివరి రోజు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని ఎస్ఐ దత్తాద్రి దర్శించుకుని, ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ సభ్యుడు మేడిపల్లి మనోహర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎడమల జయ-లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ భుక్యా లావణ్య-రాథోడ్, మాజీ ఉప సర్పంచ్ రాచకొండ రాజేశం, నాయకులు ఎండీ ఇబ్రహీం, ఎడమల లక్ష్మారెడ్డి, కొండ్ర రాంచందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సాతాల్ల రమేశ్, తిరుపతి, బేర మహేశ్, యాసాల మల్లికార్జున్, బైరవేని మహేశ్, వెంకన్న, తిరుపతి, జగన్, రమేశ్, రాజు, సురేశ్, రాజన్న, మధు, జగదీష్, శేఖర్, ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీనివాసా చార్యులు, ఉప అర్చకుడు రామాచార్యులు, అర్చకులు, జగన్నాథ స్వామి సేవకులు, యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

ధర్మపురి, జూలై 11: అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచించారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులపై గురువారం ధర్మపురి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కలెక్టర్ సత్యప్రసాద్ అధ్యక్షతన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన, ప్రగతిలో ఉన్న అభివృద్ధి పనుల వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ, గ్రామాల్లో, పట్టణంలో పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ధర్మపురిలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి మార్గం చూడాలన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి జీరో కరెంటు బిల్లు అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. అనంతరం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అంతకు ముందు ధర్మపురిలోని సంస్కృతాంధ్ర కళాశాలను పరిశీలించారు. ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ కృష్ణచైతన్య, ఎంపీడీవో రవీందర్, అధికారులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద బోర్ ఏర్పాటు

పెగడపల్లి, జూలై 11: నర్సింహునిపేట గ్రామంలోని పోచమ్మ ఆలయం వద్ద ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సహకారంతో భక్తుల సౌకర్యార్థం బోర్ వేయించినట్లు మండల రైతు సంఘం నాయకుడు సంది మల్లారెడ్డి తెలిపారు. బోర్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు మల్లారెడ్డి, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

జగిత్యాల: బోనాలు ఎత్తుకున్న దావ వసంత, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి

పోచమ్మ బోనాలు

జగిత్యాల, జూలై 11: జిల్లా కేంద్రంలోని హనుమాన్‌వాడలో హనుమాన్ మున్నూరు కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు చేశారు. కాగా, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి బోనం ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయానికి తరలివెళ్లారు. బోనాల్లో తెచ్చిన నైవేద్యం అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకల్లో కౌన్సిలర్లు పద్మ, రాజేశ్ నాయకులు శేఖర్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల, జూలై 11: పట్టణంలోని రాంనగర్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గురువారం పోచమ్మ బోనాలు చేశారు. వేడుకల్లో గంగపుత్ర సంఘం నాయకులు మాడవేణి నరేశ్, సురేశ్, అశోక్, నర్సయ్య, శ్రీనివాస్, కొండయ్య, రాజు, స్వప్న, పుష్పలత, నీలాదేవి, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

కోరుట్ల, జూలై 11: అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సురేశ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని సీ ప్రభాకర్ భవనంలో గురువారం నిర్వహించిన పార్టీ నాయకుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సత్వరమే నెరవేర్చాలన్నారు. కొత్తగా రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ సహాయ కార్యదర్శి చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు, పట్టణ కార్యదర్శి రాధ, నాయకులు రామిల్ల రాంబాబు, దాసరి మనోహర్, మహేశ్, మ్యాదరి గణేశ్, రమేశ్, సమీర్ వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి నిధుల మంజూరు

మెట్‌పల్లి రూరల్, జూలై 11: మెట్‌పల్లి మండలం కొండ్రికర్ల గ్రామంలో రేణుకా ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి రూ. పది లక్షలు మంజూరైనట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. ఈమేరకు గురువారం నిధుల మంజూరు పత్రాన్ని గౌడ సంఘం సభ్యులకు కృష్ణారావు అందజేశారు. ఈ సందర్భంగా నిధుల మంజూరుకు కృషి చేసిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి నర్సింగరావుతో పాటు కృష్ణారావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. పుల్ల కిష్టాగౌడ్, తిరుపతిగౌడ్, పూదరి నర్సాగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేసి.. అభిమానం చాటి

మేడిపల్లి: దేశాయిపేటలో పేద విద్యార్థులకు సైకిళ్లను అందజేస్తున్న బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జలపతిరెడ్డి, తదితరులు

కోరుట్ల/మేడిపల్లి/కథలాపూర్/కొడిమ్యాల/మల్యాల, జూలై 11: జిల్లా వ్యాప్తంగా గురువారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ పుట్టిన రోజు వేడుకలను బీజేపీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, సేవా కార్యక్రమాలు చేపట్టారు. కోరుట్ల పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో కౌన్సిలర్ పెండెం గణేశ్, బీజేపీ నాయకులు కలాల సాయిచంద్, పోతుగంటి శ్రీనివాస్, గిన్నెల అశోక్, గంగాధర్, గుండేటి సంజీవ్, సాగర్ పాల్గొన్నారు. మేడిపల్లి మండలం కట్లకుంటలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులను బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా మాజీ నాయకుడు నారాయణరెడ్డి అందజేశారు. భీమారం మండలం దేశాయిపేట గ్రామంలో నలుగురు పేద చిన్నారులకు బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నాడి జలపతిరెడ్డి సైకిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సంతోష్‌కుమార్, నారాయణరెడ్డి, భూమయ్య పాల్గొన్నారు. కథలాపూర్ మండలం సిరికొండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బీజేపీ నాయకులు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. నాయకులు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, కంటె సత్యనారాయణ, వెంకటేశ్వర్‌రావు, మేడిచెలిమెల రవి, బద్రి సత్యం, మల్యాల మారుతి, కాసోజి ప్రతాప్, మామిడిపెల్లి ప్రవీణ్, ప్రమోద్, జక్కని శ్రీనివాస్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. కొడిమ్యాల ప్రభుత్వ దవాఖానలో రోగులకు బీజేపీ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు నాంపల్లి రాజేశం, బోగ రాజేశ్, భూమేశ్, చిరంజీవి, అశోక్, భాస్కర్‌రెడ్డి, దేవయ్య, శ్రీధర్ పాల్గొన్నారు. కొండగట్టు అంజన్న ఆలయంలో మల్యాల మండల బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బింగి వేణు, నేరెళ్ల శ్రావణ్ కుమార్, గాజుల మల్లేశం, సామ మహిపాల్ రెడ్డి, పిల్లి రాజశేఖర్, కొక్కెర మల్లేశం యాదవ్, కొణిదెల రాజన్న, రాచర్ల రాములు, కోన శీను, బొడిగె సురేశ్, పొరండ్ల మహేశ్, నీలం రవి, నక్క ఆనందం, ముత్యాల మధు, సోనాకుల శ్రీనివాస్, జవ్వాజి రాజ్ కుమార్, బండారి రాజు, సంకుర్తి వేణు, బాలగంగస్వామి, బండారు వేణుగోపాల్, గవాస్కర్, ఇట్టిరెడ్డి లింగారెడ్డి , గోపిరెడ్డి, గొర్రె గంగన్న, పొనుగంటి గౌతం పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

కోరుట్ల రూరల్, జూలై 11: యూసుఫ్‌నగర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్టు సభ్యుడు ఆరె రాజు తన పుట్టిన రోజును పురస్కరించుకొని నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, పవన్, బన్నీ, గుగ్గిల్ల సురేశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీలకు సన్మానం

మల్లాపూర్, జూలై 11: మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీకి చెందిన మాజీ ఎంపీటీసీలు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, మర్రిపల్లి సత్తమ్మ, మామిడి మంజుల, గున్నాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కడకుంట్ల సాయి కుమార్‌ను గురువారం టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణారావు సన్మానించారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, నాయకులు నల్ల బాపురెడ్డి, వనతడపుల నర్సయ్య, మహ్మద్ రఫీ, కోటగిరి ఆనంద్‌గౌడ్, ఇస్లావత్ శంకర్, ఎల్క కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీలను సన్మానిస్తున్న టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణారావు

బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత

మల్లాపూర్: బాధిత కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న ఆయా సంఘాల సభ్యులు

మల్లాపూర్, జూలై 11: మండలంలోని వీవీరావుపేట గ్రామానికి చెందిన కండెల వెంకట్ ఇటీవల సౌదీలో ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా, బాధిత కుటుంబ సభ్యులకు జీడబ్ల్యూఎస్ దమ్మం శాఖ ఇన్‌చార్జి బాలసాని లక్ష్మీనారాయణ మిత్రమండలి సభ్యులు రూ. 25 వేలు, వీవీరావుపేట గల్ఫ్ గ్రూప్ సభ్యులు రూ. 8 వేలు గురువారం అందజేశారు. ప్రశాంత్, దివాకర్, నరేశ్, శ్రీనివాస్, స్వామి, కాశీరెడ్డి, రవి, మహేశ్, టోని, సతీశ్, శ్రీనివాస్, ప్రసాద్ పాల్గొన్నారు.

కొడిమ్యాల, జూలై 11: కొడిమ్యాలకు చెందిన ఆరె అంజయ్య, ఈగె రజిత, నల్లగొండ గ్రామానికి చెందిన దండు శేఖర్, తిప్పాయిపల్లికి చెందిన కొత్తపెల్లి కిషన్ ఇటీవల మృతి చెందారు. కాగా, టీఎల్ యువసేన ఫౌండర్ తూడి లచ్చన్న గురువారం ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు రాజశేఖర్, రాజేశ్, పోశాలు, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్, జూలై 11: కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ భైర దేవ్‌యాదవ్ గురువారం తన పుట్టినరోజును పురస్కరించుకొని గల్ఫ్ బాధిత కుటుంబానికి రూ. 25 వేలు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. బీమారం మండలం మోత్కురావుపేట గ్రామానికి చెందిన భూమల్ల గణేశ్ ఇటీవల దుబాయ్‌లో ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్‌లో పడి మృతిచెందారు. కాగా, గణేశ్ కుటుంబసభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా విషయం తెలుసుకున్న భైర దేవ్‌యాదవ్ తన మిత్రుల ద్వారా నగదు అందజేశారు. ఆర్థికసాయం అందించిన దేవ్‌యాదవ్‌కు బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సంక్షేమానికి సర్కారు పెద్దపీట

లబ్ధిదారుకు కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి

జగిత్యాల అర్బన్, జూలై 11: ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్‌వీఎల్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథిగా హాజరైన చైర్‌పర్సన్ లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు.

మాజీ వైస్ ఎంపీపీకి సన్మానం

మల్లాపూర్, జూలై 11: మండలంలోని ముత్యంపేట గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ గౌరు నాగేశ్‌ను బీఆర్ఎస్ నాయకులు గురువారం సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చింతల రమేశ్, నాయకులు విజయ్, చిన్నగంగారం, లక్ష్మణ్, రాకేశ్, రంజిత్, రాజం, శివ, అనిల్, నాగరాజు, ప్రవీణ్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

క్షయ నిర్ధారణ పరీక్షల శిబిరం

గ్రామస్తులకు క్షయ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న వైద్య బృందం

మల్లాపూర్, జూలై 11: మండలంలోని వేంపల్లి గ్రామంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో గురువారం క్షయ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి వాహిని, టీబీ సూపర్‌వైజర్ ఆంజనేయులు సుమారు 22 మందికి తెమడ పరీక్షలు నిర్వహించారు. అలాగే, సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ ఉమాదేవి, సిబ్బంది కోమల, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం అంటే జర్నలిస్టులపై దాడి చేయడమా?

జగిత్యాల, జూలై 11: ఇందిరమ్మ రాజ్యం అంటే జర్నలిస్టులపై దాడి చేయడమా అని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత ప్రశ్నించారు.? పట్టణంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్టులకు రక్షణ కరువైందన్నారు. కవరేజ్‌కి వెళ్లిన జర్నలిస్టుపై దాడి చేయడం దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ హయాంలో మీడియాపై దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పోటీ పరీక్షల విషయంలో పునరాలోచన చేయాలని, జర్నలిస్టులపై దాడులు నిలువరించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులకు దిగితే అండగా నిలిచి, ప్రభుత్వ విధానాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని హెచ్చరించారు.

మారెమ్మ ఉత్సవాలు

మల్లాపూర్, జూలై 11: మల్లాపూర్‌లో మారెమ్మ ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి గ్రామస్తులు నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులంతా కలిసి వన భోజనాలు చేశారు. వేడుకల్లో ఆలయ కమిటీ అధ్యక్షుడు సంగ గంగరాజం, కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు కొండగట్టు అంజన్న ఆలయ హుండీ లెక్కింపు

మల్యాల, జూలై 11: కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధానంతో పాటు అనుబంధ ఆలయాల్లోని హుండీలను శుక్రవారం లెక్కించనున్నట్లు ఆలయ ఈవో ఆకునూరు చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ